తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
06 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :

## న్యాల్‌కల్ పిహెచ్‌సిలో సమకూరిన సౌకర్యాలు

- సీఎస్ఆర్ నిధులు రూ:16 లక్షలతో పలు సౌకర్యాల ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న జిల్లా వైద్యాధికారి వసంతరావు





న్యాల్‌కల్, ఫిబ్రవరి 05, (జనం సాక్షి) : దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితం న్యాల్ కల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. 10 పడకల సామర్థ్యం గల ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా కనీస సౌకర్యాలు ఏర్పాటు లేని కారణంగా రోగులు, బాలింతలు, గర్భిణీలు, ఆరోగ్య సిబ్బంది తరచు ఇబ్బందులకు గురయ్యేవారు. మరమ్మతుల కోసం అరకొరగా విడుదలైన నిధులతో నాణ్యతలేని పనులను చేపట్టడం కారణంగా ఆసుపత్రికి వచ్చి పోయే రోగులకు అవస్థలు శర మామూలుగా మారాయి. ప్రధానంగా వర్షాకాలంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు లేని కారణంగా రోగులు నానా అవస్థలకు గురయ్యేవారు. ఎట్టకేలకు జిల్లా పరిశ్రమల శాఖ, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్, తదితరుల చొరువుతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిధుల మంజూరుకు కృషి చేశారు.

**రూ:16 లక్షల సీఎస్ఆర్ నిధులతో పలు సౌకర్యాలు ఏర్పాటు**

2025 ఆర్థిక సంవత్సరానికి గాను కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను.. సెంటర్ ఫర్ యూత్ డెవలప్మెంట్ అండ్ యాక్టివిటీస్ (సీవైడీఎం), సీఐఈ ఇండియా స్వచ్ఛంద సంస్థలు పూనే వారి సౌజన్యంతో రూ.16 లక్షల మేర నిధులు మంజూర య్యాయి. మంజూరైన నిధులతో గత కొన్ని మాసాలుగా అవసరమైన పలు పనులను చేపట్టారు. రోగులు, ఆసుపత్రి సిబ్బంది కోసం పలు సౌకర్యాలు ఆసుపత్రి పరిధిలోని 17 గ్రామాలతో పాటు సమీప మండలాల్లోని బాలింతలు, రోగులు తరచుగా చికిత్సల కోసం వచ్చి పోతుంటారు. కనీస సౌకర్యాల ఏర్పాటు లేని కారణంగా.. మంజూరైన రూ:16 లక్షలతో.. న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేంద్రం ఆవరణలో పలు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా సమావేశ మందిరం, మరుగుదొడ్ల ఏర్పాటు, కుళాయిలు, శుద్ధి జలం ప్లాంటు, ఆసుపత్రి భవనం పైకి వెళ్లేందుకు మెట్ల నిర్మాణం, పైకప్పున మరమ్మతులు, మిగతా 7లో..

## బిజెపితోనే భవిష్యత్తు

- ఎంపీ డికె అరుణ - పేట జిల్లాలో బిజెపి రోడ్ షో సక్సెస్



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5(జనం సాక్షి): రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని బిజెపి తోనే భవిష్యత్తు అని పాలమూరు ఎంపీ డికె అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లాలో మద్దూరు, నారాయణపేట మున్సిపాలిటీలో నిర్వహించిన రోడ్ షోలు సక్సెస్ అయ్యాయి. రోడ్డు షోలో ఎంపీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఖాళీ అవుతున్నదని రాష్ట్రంలో గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన ఏమాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. నారాయణపేట, మద్దూర్ పట్టణాలు అభివృద్ధి కావాలంటే పెద్ద ఎత్తున నిధులు వేస్తే తప్ప అభివృద్ధి కాదన్నారు. బీజేపీనీ గెలిపిస్తే కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చుకొని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద పైసా లేదని, వృద్ధులకు రూ.4వేల పెన్షన్ రాలేదని, 18 ఏళ్లు దాటిన మహిళలకు 2500 రూపాయలు ఇప్పటికీ ఇవ్వడం లేదని అన్నారు. దెప్పి పొడిచారు.ఇందిరమ్మ ఇండ్లు రావాలంటే.. కాంగ్రెస్ కి ఓటువేయాలని భయపెడుతున్నారనీ ఆరోపించారు.ఎన్ని ప్రజలను సార్లు మోసం చేస్తారనీ ప్రశ్నించారు. సీఎం అయితే పాలమూరు బాగుపడు తుందని ఎమ్మెల్యేలను గెలిపించారు రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందనీ నిలదీశారు. కేసీఆర్ అప్పులు చేసి పోయాడు.. ఖజానా ఖాళీ అయ్యిందని చెబుతున్నారని, ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్తితి తెలియదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ జుటా మాటలు నమ్మకండి అని.. మిగతా 7లో..

## జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన

- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కదిలిన జగ్గారెడ్డి కుటుంబం
- సంగారెడ్డి పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా జయా చైతన్య రెడ్డి ఇంటింటి ప్రచారం
- సంగారెడ్డిలో సభలు, సమావేశాలు, చేరికలు, ఇంటింటి ప్రచారంతో
- హోరోత్తించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 5 (జనం సాక్షి)** మున్సిపల్ ఎన్నికలకు కొన్ని రోజులే మిగిలి ఉండటంతో సంగారెడ్డి, సదాశివపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రచార వేగాన్ని పెంచింది. జగ్గారెడ్డి కూతురు జయాచైతన్య రెడ్డి, సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి గురువారం పట్టణంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. జయాచైతన్య రెడ్డి సంగారెడ్డి పట్టణంలోని 21, 19, 29, 8,27వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఇల్లుల్లు తిరుగుతూ, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జయాచైతన్య రెడ్డి అందరినీ ఆకర్షిం చారు. ప్రచారం సందర్భంగా జయా రెడ్డికి ప్రజలు తమ సమస్యలను వివరి ంచారు. మీకు జగ్గారెడ్డి ఉన్నారు.ధైర్యంగా ఉండండి అంటూ ప్రజలకు భరోసా కల్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సంగారెడ్డి పట్టణం అభివృద్ధిలో ముందుకు సాగాలి అంట్లే మిగతా 8లో..



## కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5 (జనం సాక్షి): పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, నిశితంగా పరిశీలించారు. మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఈడియం సందీప్ పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే పేదలకు మరిన్ని పథకాలు

- ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్
- ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు
- బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



అలంపూర్, ఫిబ్రవరి 5 (జనం సాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత విద్యుత్ కరెంటు సన్న బియ్యం పంపిణీ ఇలా అనేక రకాల పథకాలు మంజూరు అవుతున్నాయని ప్రజలు ఆశీర్వదిస్తే ఇంకా అత్యధిక పెద్ద ఎత్తున ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూస్తామని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా మిగతా 7లో..



## ఎన్నికల్లో పోటీ అభ్యర్థులకు అవగాహన

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి):జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నాగర్ కర్నూల్ మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు భీమ్లా మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు అందరూ వారి వ్యయముల ఖాతా నిర్వహణ ఖర్చులకు సంబంధించిన ఖాతా నిర్వహణ రిజిస్టర్, బ్యాంక్ స్టేట్మెంటు మరియు రషీద్ బిల్లులు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ సహాయ వ్యయ పరిశీలకులు దగ్గరికి తీసుకువచ్చి వివరాలను తనిఖీ చేయించుకోవాలని తెలియజేశారు. 7, 9వ తేదీలలో అభ్యర్థులు తమ వివరాలను కార్యాలయానికి తీసుకువచ్చి తనిఖీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యయ పరిశీలకులు పర్వీన్ బేగం, అకౌంటెంట్ టీం వెంకట్ రాములు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఎస్సై గోవర్ధన్, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే,, అభివృద్ధికి కృషి చేస్తా

- బిఆర్ఎస్ అభ్యర్థి 2వ వార్డు మహమ్మద్ హమేద్



నర్సాపూర్, ఫిబ్రవరి 5 జనం సాక్షి : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ 2వ వార్డు అభ్యర్థి మహమ్మద్ హమేద్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి హమేద్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తానని అన్నారు. వార్డు అభివృద్ధి జరిగిందంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ ని గెలిపించండి

- 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి క్రాంతి కిరణ్

నర్సాపూర్, ఫిబ్రవరి 5 జనం సాక్షి : నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి క్రాంతి కిరణ్ అన్నారు గురువారం నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే 10వ వార్డును అందంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందరికీ అందేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్ నాయక్ పార్టీ నాయకులు అశోక్ సురేష్ నాయక్ కుమ్మరి సురేష్ షణ్ముఖ చారి కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విజయం సాధించి హామీలను అమలు చేస్తాం

మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ మునిసిపల్ ఎన్నికలలో విజయం సాధించి పెండింగ్లో ఉన్న హామీలను అమలు చేయడంతో పాటు మునిసిపాలిటీలను తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు అన్నారు. గురువారం మునిసిపాలిటీ పరిధిలోని 8, 24 వార్డులలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. రైతులకు సంకెళ్లు వేసిన పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన సాగిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. దేశాన్ని మూడు ముక్కలు చేయాలని కుట్రలు నరేంద్ర మోడీ పన్నుతున్నారని కాంగ్రెస్ పార్టీ దాన్ని తిప్పి కొడుతుందని అన్నారు. ఒక ఇంట్లో నలుగురు మహిళలకు పింఛన్ ఇవ్వడం సాధ్యం కాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్థానిక



ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. 8వ వార్డు అభ్యర్థి బాదం రమేష్, నరేందర్, హకీం విశ్వప్రసాద్, నిరంజన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లమల్ల అడవిలో నీటి వసతి, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

శివ స్వాముల సేవాసమితి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు గోనెల వెంకట్ రాములు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి): జ్యోతిర్ముడుతో శ్రీశైలానికి పాదయాత్రలు శివ స్వాములు కర్ణాటక, మహారాష్ట్ర నుండి పాలమూరు జిల్లా గుండా ప్రారంభమయ్యాయి. మార్గమధ్యలో నల్లమల్ల అడవి ప్రాంతంలో నీటి వసతి కల్పించాలని అలాగే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కొడంగల్, కోస్గి, హన్వాడ, మహబూబ్నగర్ భూత్పూర్, నాగర్ కర్నూల్, అచ్చంపేట, మన్ననూరు, ఓటవర్లపల్లి, పాతాళ గంగ వరకు ఏర్పాటు చేయాలని అన్నారు. వేలాదిగా శివ స్వాములు తరలి వస్తున్నారని శివ స్వాములకు అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి శివ స్వాముల సేవాసమితి అధ్యక్షులు పాలమూరు జిల్లా గోనెల వెంకట రాములు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో

## వార్డును మరింత అభివృద్ధి చేస్తా..

- 23వ అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి

సదాశివపేట ఫిబ్రవరి 5 (జనం సాక్షి) రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహాయ సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ 23వ వార్డు అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి అన్నారు. గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటల గారడితో ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజలు ఈ విషయాన్ని గమ నించి జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసే భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.





## తూప్రాన్ గీతా విద్యా సంస్థలకు అంతర్జాతీయ అవార్డు

గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026 అవార్డు



తూప్రాన్ ఫిబ్రవరి 5 (జనం సాక్షి): తూప్రాన్ గీతా విద్యా సంస్థలకు అంతర్జాతీయ స్థాయిలో అవార్డ్ దక్కింది. దుబాయిలో జరిగిన అంతర్జాతీయ విద్యా సదస్సు-2026లో గీతా విద్యా సంస్థల చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్ పి.భరత్‌లు ఈ అవా ర్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షితమైన వాతావరణం ,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ,విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రాధాన్యతనిస్తూ అత్యాధునిక మౌలిక సదుపాయాలు ,క్రమశిక్షణ ,నైతిక విలువలు ,సాంకేతికను ఉపయోగించడం మరియు విద్యార్థి తల్లిదండ్రులతో బలమైన అనుబంధం కలిగి ఉండడం అనే ప్రధాన అంశాలను కలిగి ఉన్న విద్యాసంస్థలుగా గీతా విద్యాసంస్థలకు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ -2026 అవార్డ్ దక్కిందన్నారు.
33 ఏళ్లుగా ఎంతో నిబద్ధతతో విలువ ఆధారిత విద్యను అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్ , కె.నారాయణ గుప్త, పి.మౌనిక, ప్రిన్సిపాల్ రజినీష్ గౌతమ్ , ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## న్యాయవాది స్వప్నను హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి):చేవెళ్ల న్యాయవాదిని స్వప్నను హత్య చేసిన దుండగులను వెంటనే కఠినాతి కఠినంగా శిక్షించాలని నాగర్ కర్నూల్ జిల్లా బార్ ప్రెసిడెంట్ రవికాంత్ రావు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కోర్టు ముందు న్యాయవాదుల తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ప్రజల తరఫున న్యాయపోరాటం చేస్తున్న న్యాయవాదుల పైన దాడులకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలోనూ న్యాయవాదుల పైన దాడులు చేసి క్రూరంగా హతమార్చిన వ్యక్తులు తమ పలుకుబడి ఉపయోగించుకొని చట్టాలను లెక్కచేయకుండా యదేచ్ఛగా తిరిగి సమాజంలో తిరుగుతున్నారు. హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించే వరకు న్యాయవాదులు సమష్టిగా పోరాడతామని అన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై వెంటనే ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి స్పెషల్ పీపీని నియమించి త్వరితగతిన మూడు నెలల వ్యవధిలోనే కేసు పూర్తి చేసి అంతకులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న న్యాయవాదులందరు ఇలా అడ్వకేట్ల పై దాడికి పాల్పడే వారి కేసులను వాదించకూడదని న్యాయ వాదులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# 14వ వార్డు అభ్యర్థి రచన ధనరాజ్ జోరుగా ప్రచారం

**తూప్రాన్ ఫిబ్రవరి 5 ( జనం సాక్షి):** తూప్రాన్ అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోతరాజు రచన ధనరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా మాజీ ఎంపీపీల పోరం అధ్యక్షులు కల్లూరు హరికృష్ణ తెలిపారు. తూప్రాన్ మున్సిపాలిటి 14వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి పోతరాజు రచన ధనరాజ్ ఇంటింటి ప్రచారం లో ఆయన పాల్గొన్నారు. ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్న రన్నారు. భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసిన వార్డు ఇంచార్జ్ మల్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని 14వ వార్డులో వార్డు ఇన్చార్జ్ మల్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థి పోతరాజు రచనా ధనరాజ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తూప్రాన్ మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఓటరుకు వివరించారు. అలాగే ప్రతి ఇంటికి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం



కల్లబొల్లి హామీలతో గద్దెనెక్కి గతంలో ఉన్న సంక్షేమ పథకాలకు తిలోదకాలు ఇచ్చిందన్నారు. గడచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ



ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు బలపరిచిన 14వ వార్డు అభ్యర్థి పోతరాజు రచనా ధనరాజును భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ఓటర్లను ఇన్చార్జి ఆంజనేయులు గౌడ్ శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణలు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు శ్రీకాంత్, బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## చరవాణిలు బాధితులకు అందజేత

**పాపన్నపేట, ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** అపహారణకు గురైన చరవాణిలు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 13 చరవాణిలు గురువారం ఠాణాలో బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ ప్రాంతాల్లో 475 అపహారణకు గురి కాగా ఇప్పటికీ వరకు 92.42 శాతం 439 చరవాణి లను బాధితులకు అందించమన్నారు. ప్రతి ఒక్కరూ తమ చరవాణిలు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు.

## రమేష్ గౌడ్ ముమ్మర ప్రచారం

**- 9వ వార్డు బిజెపి అభ్యర్థి రమేష్ గౌడ్**



**జనంసాక్షి ఫిబ్రవరి 5 నర్సాపూర్ :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు వెంకటేశ్వర కాలనీలోనీ బిజెపి అభ్యర్థి రమేష్ గౌడ్ గురువారం ప్రజలతో భారీ ర్యాలీగా వెళ్లి ముమ్మర ప్రచారం చేశారు. గడపగడపకు తిరుగుతూ 9వ వార్డు ప్రజలు తనకు కేటాయించిన కమలం గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్‌గా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఒక్కసారి అవకాశం ఇస్తే 9వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి కార్యకర్తలు రాణి తదితరులు పాల్గొన్నారు.



## ఆకునూరులో ఆరోగ్యలక్ష్మి సమావేశం

**చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 05 :**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ 1,5,6 అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ కొమ్ము రవి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో అన్నప్రసాన అక్షరాభ్యాసం నిర్వహించారు. గర్భిణులు కిషోర బాలికలకు ఒకపూట సంపూర్ణ భోజనంపై అంగన్వాడి సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా జన్మిస్తారని, స్టోర్ రూమ్ ఏడబ్ల్యూసీ కి హామీ ఇచ్చారు. న్యూట్రి గార్డెన్ ఏర్పాటుకు తన వంతు సహాయం చేస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం నాగిల్ల శ్యాంసుందర్ రెడ్డి, సీఆర్పి కనకరాజు, వార్డు మెంబర్ భాస్కర్, డాక్టర్ అనిల్, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**- కాంగ్రెస్ అభ్యర్థి పంబల్ల వినీత్**

**నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణ అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని 11వ వార్డ్ అభ్యర్థి పంబల్లవినీత్ అన్నారు. బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి పంబల్ల వినీత్ మాట్లాడుతూ వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు .రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మండలపార్టీ అధ్యక్షులు మల్లేశం మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్ నాయక్ నాయకులు సురేష్ నాయక్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో దూసుకెళ్తున్న పైడి శ్రీధర్ గుప్త



**నర్సాపూర్ (జనంసాక్షి) ఫిబ్రవరి 05 :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్తా వార్డుల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలో 9వ వార్డులో పైడి శ్రీధర్ గుప్తా అభిమానులు కార్యకర్తలు గడపగడప తిరుగుతూ ప్రతి ఓటరు ను కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైడి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ 9వ వార్డును అందంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు అన్ని అభివృద్ధి పనులు చేయిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి రవి నాయక్ లింగాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ గుప్తా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాండమైజేషన్ ద్వారా అధికారుల కేటాయింపు

**సంగారెడ్డి ఫిబ్రవరి 05 (జనం సాక్షి):**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ – జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డిఇఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల భవన నిర్మాణాలకు భూమి పూజ

**- మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**

మునిపల్లి, జనవరి 5 (జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో మహిళా సంఘాల నూతన భవనాల నిర్మాణాలకు భూమి పూజ చేసినట్లు రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మునిపల్లి మండలంలోని బుధేరా, ఇబ్రహీంపూర్, మేళసంఘం, తాటిపల్లి గ్రామాలలో మహిళా సంఘాల భవన నిర్మాణాలకు ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో మునిపల్లి మండలంలోని పలు గ్రామాలలో మహిళా సంఘాల భవనాల నిర్మాణాల కోసం భూమి పూజ చేసినట్లు తెలిపారు. త్వరలో నూతన భవన నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి, బుధేర సర్పంచ్ కే. మల్లేశం, ఇబ్రహీంపూర్ సర్పంచ్ ల్యాగల అశోక్, , మేళసంఘం సర్పంచ్ కే. లక్ష్మి, తాటిపల్లి సర్పంచ్ రాములు, బుదేరా ఉపసర్పంచ్ ఇస్మాయిల్, మాజీ కోఆప్షన్ సభ్యులు రహీం వివిధ గ్రామాల ఉప సర్పంచులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీడీవో కృష్ణయ్యకు సర్పంచ్ కదిరే శేఖర్ సన్మానం

ఉర్కొండ ఫిబ్రవరి 5 (జనం సాక్షి) గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా సేవ పురస్కారం అందుకున్న ఊరుకొండ మండల ఎంపీడీవో కృష్ణయ్యను మండలంలోని జకినాలపల్లి గ్రామ సందర్శనకు వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్ కదిరి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఎంపీడీవోతో కలిసి సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న ఉపయోగం లేని చెట్లను తొలగించాలని సర్పంచ్, ఎంపీడీవో దృష్టికి ఉపాధ్యాయులు తీసుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్,మిషన్ భగీరథ ఏఈ రోహిత్, పంచాయతీ కార్యదర్శి ముస్తఫా, ఉప సర్పంచ్ రాజశేఖర్, వార్డు సభ్యులు వెంకటేష్, మాధవి,గ్రామస్తులు రామస్వామి యాదగిరి, రహమాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం


### - కాంగ్రెస్ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్




సదాశివపేట ఫిబ్రవరి 5(జనం సాక్షి) : పట్టణాల అభివృద్ధి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో భారీ ఎత్తున నిధులు మంజూరు చేయించి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సొంత నిధులతో వార్డుల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రథమ వార్షికోత్సవం

**పాపన్నపేట, ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** పాపన్నపేట మండల కేంద్రంలోని మర్రి చెట్టు ప్రాంగణంలో ఉన్న శ్రీ ప్రసన్నాం జనేయ స్వామి స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని సుం దరంగా బంతి పూలతో అలంకరించారు. గణపతి పూజ,సింధూర అభిషేకాలు, విశేష పూజలు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



## బిఆర్ఎస్ మద్దతు అభ్యర్థులను ఆశీర్వదించండి

**ఎమ్మెల్సీ రోడ్ షోలో ఎమ్మెల్సీ చల్లా**

అలంపూర్, ఫిబ్రవరి 5 (జనం సాక్షి): బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను గత ప్రభుత్వంలో అమలు చేశామని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో ప్రయోజనం పొందారని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి గులాబి దళంతో కలిసి కారు గుర్తు ప్రచారం చేశారు. ఈ రోడ్ షో ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని రేకెత్తించింది. కారు గుర్తుకు భారీ మద్దతు పలికారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరానికి అడుగుపెట్టినా, 6 గ్యారంటీల్లో ఏది పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి ఓటు వేసి మోసపోకండన్నారు. అనంతరం చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్ మాట్లాడుతూ గతంలో 14వ వార్డు నుంచి గెలిచి అవార్డులో సిసి రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థ, త్రాగునీరు సమస్య మొదలగు ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి దిశగా చేశానో అదేవిధంగా ఐజ మున్సిపాలిటీలో అని వార్డులలో నేను తప్పకుండా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కారు గుర్తుకి ఓటు వేసి 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించగలరని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## జ్ఞానేశ్వర వాత్సల్య మందిరంలో శివ దీక్షా

### స్వాములకు, అన్న ప్రసాదం, వసతి ఏర్పాటు



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం ఆవరణలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీశైలం వెళ్తున్న శివదీక్ష స్వాములకు, మరియు కాలినడకన వెళ్తున్న భక్తులకు ఈ నెల 6 నుండి మహాశివరాత్రి వరకు ఆకారపు వంశీయులచే అన్న ప్రసాదం అల్పాహారం వసతి ఏర్పాటు చేస్తున్నట్లు జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం అధ్యక్షులు ఆకారపు విశ్వనాథం తెలిపారు. శివ దీక్ష స్వాములకు, వివిధ దూర ప్రాంతాల నుండి శ్రీశైలం వెళ్తున్న స్వాములకు, కాలినడకన వెళ్తున్న శివ భక్తులకు శుక్రవారం మధ్యాహ్నం నుండి మడితో కూడిన అన్న ప్రసాదం, రాత్రి వేళలో అల్పాహారం, త్రాగునీటి నీటి వసతి, స్నానం సంధ్య వార్చుటకు నీటి వసతి, సెల్ ఫోన్ చార్జింగ్ వసతి, రాత్రి వేళలో విశ్రమించుటకు వసతి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత శివ స్వాములు శ్రీశైలం వెళ్తున్న భక్తులు ఈ సేవను వినియోగించు కోవాలని ఆకారపు వంశీయులు ఆకారపు విశ్వనాథం, శంకరయ్య, నరసింహస్వామి, రవికుమార్, బద్రీనాథ్ లు కోరారు. మరిన్ని వివరాలకు 9848320723, 9490236890 సెల్ నెంబర్ లో సంప్రదించాలన్నారు.

## మహిళా సంఘ భవనాలకు రూ. 8.40 కోట్లు

**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**జడ్చర్ల, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 84 గ్రామైక్య సంఘాల (వీఓల) భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 8.40 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ఒక్కో భవనాన్ని రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. మండలాల వారీగా నవాబుపేటలో 24, బాలానగర్‌లో 17, ఊర్కొండలో 16, జడ్చర్లలో 14, రాజాపూర్‌లో 8, మిడ్జిల్‌లో 5 భవనాలు మంజూరయ్యాయి. సొంత భవనాల ఏర్పాటుతో మహిళా సాధికారత మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు. స్థలం అందుబాటులో ఉన్న గ్రామాల్లో ఈ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## దీవించి గెలిపిస్తే... సేవకురాలుగా పనిచేస్తా

**కాంగ్రెస్ అభ్యర్థి రేణుక శ్రీనివాస్ గౌడ్**

సదాశివపేట ఫిబ్రవరి 5(జనం సాక్షి) రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వార్డు ప్రజలు తనను దీవించి గెలిపిస్తే 5 సంవత్సరాల పాటు వార్డు ప్రజలకు ఒక సేవకురాలుగా పనిచేస్తానని 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సి హెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అబద్ధపు హామీలతో వస్తున్న బిఆర్ ఎస్ అభ్యర్థుల మాటలను నమ్మొద్దని,10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో వార్డు అభివృద్ధి శూన్యం అని అన్నారు. వార్డును సొంత నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చూస్తామని తెలిపారు. ఇండ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు,న్యాయవాది కోపూరి సత్యనారాయణ గౌడ్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# 13వ వార్డును సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దుతా

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిలయన్ డాక్టర్ జానకిరామ్



**తూప్రాన్ ఫిబ్రవరి5( జనం సాక్షి)::** తూప్రాన్ మున్సిపల్ 13వ వార్డు అభ్యర్థిగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బరిలో ఉన్న లయన్ డాక్టర్ జానకిరామ్ ప్రజల మద్దతుతో విజయదిశగా దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.
13వ వార్డులో గత ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన లోపాలను పూర్తిగా తొలగించడమే తన ప్రధాన లక్ష్యమని 13వ వార్డు సింహం గుర్తు అభ్యర్థి లయన్ డాక్టర్ జానకిరామ్ స్పష్టం చేశారు.
ప్రస్తుతం వార్డులో మోరీలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నల్లా కనెక్షన్లు వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాను గెలుపొందితే ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.
అలాగే మహిళలు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమమే తన ప్రాధాన్యత అని తెలిపారు.
13వ వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ వితంతు పెన్షన్లు ఒంటరి మహిళ పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు తప్పకుండా అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధిస్తానని గట్టి హామీ ఇచ్చారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్‌గా, అలాగే ఉమ్మడి జిల్లా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడిగా ఎన్నో సంవత్సరాలుగా నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహించి, మానవత్వంతో ఎందరో నిరుపేదలకు అండగా నిలిచిన వ్యక్తిగా లయన్ డాక్టర్ జానకిరామ్ ప్రజల్లో విశేష గుర్తింపు పొందారు. 13వ వార్డులోని అక్కలు, చెల్లెల్లు, అన్నలు, తమ్ముళ్లు ఎవరికైనా ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని, ప్రజల మధ్యే ఉండి వారి గొంతుకగా నిలుస్తానని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఆయన వెంట 13వ వార్డు కు చెందిన మహిళా ఓటర్లు పాల్గొని ఈ సారి సింహం గుర్తు కు ఓటేసి జానకన్న ను గెలిపేస్తామని తెలిపారు.

# స.హ. చట్టం ద్వారా సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలి

## - డిఇఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి):**నాగర్ కర్నూల్ జిల్లా సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని డిఇఓ కార్యాలయంలో మండల విద్యాధికారులు, కార్యాలయ సిబ్బందికి సమాచార హక్కు చట్టం 2005 ద్వారా అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీ తనం పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ, సమాచార చట్టం ద్వారానే అందుబాటులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అర్జీదారు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో మండల విద్యాధికారులు, పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని మండల విద్యాధికారులకు డిఇఓ సూచించారు.



అంతకుముందు మండల విద్యాధికారులు సమాచార హక్కు చట్టం పై వివిధ రకాల అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, వెంకటయ్య, నూరుద్దీన్, షర్ఫుద్దీన్, శోభారాణి మధుసూదన్ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 49వ డివిజన్‌లో 'హస్తం' జోరు

## ప్రసన్న ఆనంద్ గౌడ్ ఇంటింటి ప్రచారానికి భారీ స్పందన



**మహబూబ్ నగర్:** మున్సిపల్ ఎన్నికల వేళ మహబూబ్ నగర్ 49వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం హోరెత్తుతోంది. "పేదల నేస్తం - మన హస్తం" అనే నినాదంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ప్రసన్న ఆనంద్ గౌడ్ తన అనుచరులతో కలిసి డివిజన్‌లో ముమ్మరంగా పర్యటిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆయన చేపట్టిన ఇంటింటి ప్రచారానికి గల్లీ గల్లీలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.


**గడప గడపకూ ప్రసన్న ఆనంద్ గౌడ్**

డివిజన్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని హామీ ఇస్తూ, ప్రసన్న ఆనంద్ గౌడ్ గడప గడపకూ వెళ్లి ప్రజల దీవెనలు అందు కుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డివిజన్‌లో నెలకొన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వార్డు సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.

**వెల్లువెత్తుతున్న మద్దతు**

ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ లోని పెద్దలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని ప్రసన్న ఆనంద్ గౌడ్‌కు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. మహిళలు ఆయనకు మంగళ హారతులతో స్వాగతం పలకగా, యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని "చేతి గుర్తుకే మన ఓటు" అంటూ నినాదాలు చేశారు. గల్లీ వాసుల నుంచి లభిస్తున్న ఈ అనూహ్య మద్దతు చూస్తుంటే ప్రసన్న ఆనంద్ గౌడ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.





# వార్డు అభివృద్ధే లక్ష్యం

## - బిఆర్ఎస్ అభ్యర్థి 11వ వార్డు అభ్యర్థి వినయ్ కుమార్

**జనం సాక్షి ఫిబ్రవరి 5 నర్సాపూర్**

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ 11వ వార్డు అభ్యర్థి వినయ్ కుమార్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి వినయ్ కుమార్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ఫలితాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**మక్తల్, ఫిబ్రవరి 05 (జనంసాక్షి)**







పాలమూరు యూనివర్సిటీ గత సంవత్సరం నవంబర్ లో నిర్వహించిన 1, 3, 5వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలలో మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి సెమిస్టర్ విభాగం నుంచి అపూర్వ 9.64, కె జ్యోతి 9.12, జస్వంత్ 9.0, ఇందుప్రియ 8.48, మూడో సెమిస్టర్ నుంచి కావేరి 8.72, ఆశ 8.44, హారతి 7.60, ఐదవ సెమిస్టర్ నుంచి పి సునీత 8.40, చైత్రిక 7.96, శరణ్య 7.84 అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఈ. నారాయణ గౌడ్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళా శక్తి భవనాలకి భూమి పూజ

**చిలప్ చేడ్,05ఫిబ్రవరి జనంసాక్షి :-** మండల కేంద్రమైనటువంటి చిలప్ చేడ్ గంగారం గ్రామలలో గురువారం నాడు నూతనంగా మహిళా శక్తి భవనాలకు స్థానిక సర్పంచులు హనుమంత్ రెడ్డిగారి సుధీర్ రెడ్డి, జుల అనిల్, ఆయా గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులు ఆధ్వర్యంలో నూతన మహిళా శక్తి భవనాలకు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు నూతనంగా చేపటే ఒక్క మహిళా శక్తి భవనాలకు రూ. 10 లక్షల రూపాయల చొప్పున మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు హనుమంత్ రెడ్డిగారి సుధీర్ రెడ్డి, జూల అనిల్,ఉప సర్పంచులు శివరాములు, రాములు, ఏపీఎం గౌరీ శంకర్, సీసీలు వెంకటలక్ష్మి, సిఏ లక్ష్మి, ఆయా గ్రామ సంఘ అధ్యక్షులు మహిళలు పాల్గొన్నారు.





## అవకాశం ఇవ్వడం.. అభివృద్ధి చేసి చూపిస్తా

**- స్వతంత్ర అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం**

**సదాశివపేట ఫిబ్రవరి 5 (జనం సాక్షి) :** సదాశివపేట పట్టణంలోని 22వ వార్డులో ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, గడప గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒకసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. తమ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డులో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి ,సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మంజీరా నదిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**చిలప్ చేడ్,05ఫిబ్రవరి జనంసాక్షి:** మండల పరిధిలోని గల చిట్కుల్ చాముండేశ్వరి ఆలయ సమీపమున ఉన్నటువంటి మంజీర నదిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలియజేశారు. మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 65 సంవత్సరాలు ఉంటుందని సమాచారం కోసం చిలప్ చేడ్ పోలీస్ స్టేషను సంప్రదించాలని అన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం



**మెదక్, ఫిబ్రవరి 5 (జనం సాక్షి):** హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైనటువంటి గౌడ సర్పంచులకు సర్వర్ సర్దాయి పాపన్న సేవా సమితి అధ్యక్షుడు పంజాల జయంతి గౌడ్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలంలోని సర్పంచులుగా ఎన్నికైనటువంటి అప్పాజీపల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్, పోతుంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు రేఖాగౌడ్, సుప్రజా హాస్పిటల్ ఎండి విజయ్ కుమార్ గౌడ్, తాళ్ల వీరేంద్ర కుమార్ గౌడ్, కుల కంటి ప్రకాష్ గౌడ్, మెదక్ జిల్లా జై గౌడ్ జిల్లా అధ్యక్షులు రామసానిపల్లి అంజా గౌడ్, శెట్టిపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కొమ్ముల రాజా గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**వెల్దుర్తి ఫిబ్రవరి 5 జనం సాక్షి**



ఇంట్లో ఎవరు లేని సమయంలో వ్యక్తి ఊరు వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బస్వాపూర్ గ్రామానికి చెందిన మధిరబోయిన మహిపాల్ వయసు 35 వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేనిది చూసి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా మృతుడి భార్య దేవమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొన దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నిత్యకృషీవలుడు 'పులి మామిడి'





### ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి

### నిత్యం ప్రజలతో మమేకం

### సమస్యలు వింటూ సహాయం చేస్తూ ముందుకు

### 12 వ వార్డు లో మమత గెలుపుకు ఖాయం అంటున్నా వార్డు ప్రజలు

**సదాశివాపేట, జనవరి 05 (జనం సాక్షి)**

మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆయన ప్రచారంలో దూసుకుపోతున్నారు. ?ప్రజా సమస్యలే అజెండాగా..?"తలోంచి సమస్య వింటా.. తలెత్తుకునేలా అభివృద్ధి చేస్తా" అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు. వార్డు పరిధిలోని ప్రతి గడపకూ వెళ్తూ, ప్రజల దీవెనలు కోరుతున్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, మౌలిక వసతుల కల్పన మరియు డివిజన్ సర్వతోముఖాభివృద్ధే తన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.స్థానికంగా అందరికీ సుపరిచితులైన పులిమామిడి, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా గుర్తింపు పొందారు. యువతను ప్రోత్సహిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ, ప్రజా సమస్యలపై అధికారులతో పోరాడటంలోనూ ఆయన ముందుంటున్నారు. "ఒక్క అవకాశం ఇవ్వండి" మీరు ఇచ్చే ఒక్క అవకాశం ఈ వార్డు రూపురేఖలను మారుస్తుంది. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం మీ సేవలో ఉంటాను.12 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమతను భారీ మెజారిటీతో గెలిపించి, ఆశీర్వదించాలని పులిమామిడి రాజు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గతంలో 12వ వార్డులో తాను చేసిన అభివృద్ధిని చూసి పులిమామిడి మమతను భారీ మెజార్టీతో గెలిపించి 12వ వార్డు అభివృద్ధికి సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## పట్టణాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి



**- 12వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా..చీల మానస**

**సదాశివపేట ఫిబ్రవరి 5 (జనం సాక్షి)**

పట్టణాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస అన్నారు. గురువారం వార్డులో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి చీల మానస మాట్లాడుతూ వార్డు ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న,ఇంచార్జి రాములు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మహిళ స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం పెద్ద పీఠం



**అల్లాదుర్గం ఫిబ్రవరి 5 (జనంసాక్షి) :** మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపే తం చేసేందుకు, తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుం దని ముప్పారం గ్రామ సర్పంచ్ కవిత అన్నారు. మండల పరిధిలోని ముప్పారం గ్రామానికి మంజూరైన మహిళా సమైక్య భవన నిర్మాణానికి వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ, స్థాయిలో శాశ్వ త భవనాల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయి ంచిందని అందుకే మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళా సాధికారిత,ఆర్థిక స్వతంత్రతను పెం చడమే ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు. ఎంపీడీఓ వేద ప్రకాశ్ రెడ్డి,ఏపీఎం రుక్మిణి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్, నాయకులు నాగప్ప, విట్ఠల్, బాల్య నాయక్,రాజు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి




**అమీన్పూర్, ఫిబ్రవరి 5(జనం సాక్షి)**

బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ను ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కలిశారు. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా తెలంగాణకు విచ్చేసిన నితిన్ నబిన్ ను గురువారం హైదరాబాద్ లోని శంషాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్ ఫోర్ట్ లో స్వాగతించి, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతం, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించిన్నట్లు అంజిరెడ్డి తెలిపారు.

# బిజెపితోనే భవిష్యత్తు



బీజేపీ అప్పుడే చెప్పిందన్నారు.కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలు నమ్మి ఓటు వేస్తే.. ప్రజలను చేశారనీ విమర్శించారు.కేంద్ర ప్రభు త్వం తక్కువ వడ్డీకి చిరు వ్యాపారులకు రుణాలు అందజేస్తుందనీ ఉపాధి కల్పించిందన్నారు.మతాల మధ్య కాంగ్రెస్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుంద న్నారు. ఊళ్లలోహిందూ,ముస్లిం భేధాలు ఉండవు.. అంద రం ఒక్కటే అనే భావ నలో మనం ఉంటాంకానీ రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందనీ విమర్శించారు.అఖండ భార తదేశంలో హిందూ, ముస్లిం,క్రిస్టియన్, సిక్కు అందరూ ఒక్కటే అని ప్రధాని మోదీ పని చేస్తున్నారన్నారు.అన్ని వర్గాల ప్రజలు అభివృ ద్ధి చెందినప్పుడే వికసిత్ భారత్ సాధ్యం అవుతుందనీ కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పని చేస్తుందన్నారు.నారాయణపేట మద్దూర్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులను గెలిపించ చాలని కోరారు.కేంద్రం నిధులతో డ్రైనేజీ,సీసీ రోడ్లు అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం ఎవరు ఆపలేరన్నారు. అభివృద్ధి కి ఎంపీగా అండగా నిలుస్తా నని భరోసా ఇచ్చారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. రోడ్ షో లో కర్ణాటక సేడం మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పాటిల్,బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ,రతంగ్ పాండురెడ్డి,ప్రతాప్ రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ జిల్లా,పట్టణ నాయకులు,బిజెపి అభ్యర్థులు పాల్గొన్నారు.

# న్యాల్‌కల్ పిహెచ్‌సిలో సమకూరిన సౌకర్యాలు

అవసరమైన చోట విద్యుత్ మరమ్మతులు, తదితర సౌకర్యాలను సమకూర్చారు.

**నేడు ప్రారంభించనున్న జిల్లా వైద్యాధికారి**

రోగులు, వైద్య సిబ్బంది కోసం సిద్ధం చేసిన పలు పనులను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, జిల్లా పరిశ్రమల ప్రత్యేకాధికారి రవీందర్ రెడ్డిలు ప్రారంభించనున్నారు.

ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలపై.."జనం సాక్షి" పలుమార్లు ప్రత్యేక, పరిశోధనాత్మక కథనాలు ప్రచురించిన కథనాలు అధికారులు, పాఠకులకు తెలిసిందే. ఎట్టకేలకు శు క్రవారం ఉదయం11:30 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి జహీరాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ లక్ష్మీ శైలజా, స్థానిక సర్పంచ్ బేగరి జ్యోతిలక్ష్మి, మాజీ సహకార సంఘం చైర్మన్ సిద్ది లింగయ్య స్వామి, తదితరులు హాజరుకానున్నట్లు స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

# ఆశీర్వదిస్తే పేదలకు మరిన్ని పథకాలు

అలంపూర్ నియోజకవర్గం ఐజ మునిసిపాలిటీలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభకు ఎస్‌ఏ సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రచారం జోరందుకొని ముందుకు పోతున్న సందర్భంలో ఐజ మున్సిపాలిటీలోని 20 వార్డుల ప్రజల ఆశీర్వాదం రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉండాలని ఏర్పాటుచేసిన ఈ ఆశీర్వాద సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఐజ మండలం కూతవేటు దూరంలో ఉన్న చిన్న తాండ్రపాడు గ్రామంలో పుట్టి ఇంత ఎత్తుకు ఎదిగినందుకు గర్వపడుతున్నానని ఈ ఐజ పట్టణ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం నాకు దొరికినందుకు సంతోష పడుతున్నానని ఆయన అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీలుగా గెలిచిన నాయకులు ఏ ఒక్కరోజైనా పేద ప్రజల బాగు కొరకు ఈ ఐజ పట్టణం బాగు కొరకు కానీ ఏ చిన్న పని చెయ్యకపోగా ఈరోజు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఫైర్ అయ్యారు. ఒక మోరిని గాని ఒక లైటును గాని ఒక రోడ్డు గాని ఒక చెత్తను గాని పట్టించుకున్నట్లు మీరు చూశారా అని ప్రజలను అడిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు హామీ ఇచ్చారు సంపత్ కుమార్ నువ్వు ఓడిపోయినప్పటికీ అలంపూర్ నియోజకవర్గంతో పాటు జోగులాంబ గద్వాల జిల్లా కూడా నీ పరిధిలోనే ఉంటుందని మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడుపుతున్న తరుణంలో ఈ అవకాశమా భగవంతుడే ఇచ్చాడనుకుని నా జిల్లా ప్రజల అభివృద్ధి కోసం ముందుకు నడుస్తానని మాటిస్తూ నీ జిల్లాకు అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు మాట ఇచ్చారని సంపత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ తో పాటు ఐజ పట్టణ ముఖ్య నాయకులు మరియు 20 వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు మరియు మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ



**కోహెడ ఫిబ్రవరి 05 (జనం సాక్షి):** మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం మహాత్మ గాంధి ఉపాధి హామీ ద్వారా 10 లక్షల రూ., ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టుటకు గాను 10 లక్షల రూపాయలు మొత్తం మంజూరు అయినట్లు సర్పంచ్ పోలు శ్రీనివాస్ తెలిపారు. సదరు పనులకు గురువారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒకేసారి రెండు పాఠశాలకు ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టుటకు 20 లక్షలు రూ.లు నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చల్ల తిరుపతిరెడ్డి గారు, పి ఆర్ ఏ ఈ సాయి పవన్ , సెక్రటరీ జగన్మోహన్, వార్డు సభ్యులు చిట్యాల సంపత్, బండి సాత్విక-భూపతి, జాగిరి లక్ష్మీనారాయణ, బస్వరాజ్ జ్యోతి, చిట్యాల శ్రీకాంత్, సుందరగిరి దేవస్థాన కమిటీ డైరెక్టర్ బూర వీరేశం, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ముంజ శివ సాయి గౌడ్, మాజి ఉపసర్పంచ్ లు వేముల చక్రపాణి, చిగురు వెంకటరెడ్డి, ఎడమల తిరుపతిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వేముల శ్రీధర్, సీనియర్ నాయకులు మల్యాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాకల రఘుపతి రెడ్డి, ముంజ వెంకటస్వామి, చిట్యాల పర్శరాములు, ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నర్సరీ పనుల పరిశీలన

**చిన్నశంకరంపేట ఫిబ్రవరి 5(జనం సాక్షి)**

చిన్నశంకరంపేట మండలం చందాపూర్ గ్రామంలో గురువారం టి ఏ. లక్ష్మణ్ నర్సరీ నిర్వహణ అందులోని పనులను పర్యవేక్షించారు. కాగా గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని ఈ ఉపాధి పనిలో పనులు చేస్తున్న కూలీలు ఉపాధి హామీ నిబంధనల ప్రకారం కూలీలు పనికి ముందు తరువాత ఫోటోలు దిగితేనే పూర్తి కూలి లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ గౌడ్, గ్రామపంచాయతీ సెక్రెటరీ సంతోష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి తదితరులు ఉన్నారు.

## అత్నూర్‌లో ఉపాధి హామీ పనులు ప్రారంభం




**న్యాల్ కల్, ఫిబ్రవరి 5, (జనం సాక్షి) :** మండలంలోని అత్నూర్ గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ అర్చన పాటిల్ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. వందలాది రైతుల రాకపోకలకు సౌలభ్యంగా ఉండేందుకు గ్రామ శివారులోని పొలాలకు వెళ్లే ప్రధాన అత్నూర్ – రామతీర్థం రోడ్డు మెరుగు పరిచేందుకు ఉపాధి హామీ ద్వారా పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానాబాయి, స్థానికులు యాదవ రావు పాటిల్, అశోక్ పాటిల్, బసయ్య స్వామి, వెంకట్ రెడ్డి,శివాజీ గౌడ్, నరసింహులు, ముస్తఫా, గ్రామ పంచాయతీ కార్యదర్శి, క్షేత్రస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 లక్షల నిధులతో మహిళ సమైక్య సంఘం భవనానికి భూమి పూజ

**చిన్నశంకరంపేట ఫిబ్రవరి 5 (జనం సాక్షి)**

చిన్నశంకరంపేట మండలం జంగారాయి గ్రామంలో మహిళ సమాఖ్య సంఘం భవనానికి సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి పాలకవర్గం చేతుల మీదుగా భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ గ్రామంలో మహిళా సమైక్య భవనానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు ఆరె భూమి రజిత, మంజుల సబిత గద్దం సురేష్ శ్యామ్ కమ్మరి కృష్ణ మహిళా సంఘాల సిఏలు వివో లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## సీఎం కప్2025-26 నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశం

**కొండాపూర్ ఫిబ్రవరి 5 (జనం సాక్షి)**

మండల పరిధిలోని గిర్మాపూర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన అసెంబ్లీ లెవెల్ సీఎం కప్ 2025-26నిర్వహణలో భాగంగా స్థానిక మండల ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ, స్థానిక గ్రామ సర్పంచ్ మహేష్ గార్ల ఆధ్వర్యం లో నిర్వహించరు. ఈ సమావేశంలో భాగంగా మొత్తం 20 ఈవెంట్లలో 13 ఈవెంట్లు గిర్మపూర్ లో మిగతా ఏడు ఈవెంట్లు సంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్ణయించారు. అసెంబ్లీ లెవెల్ సీఎం కప్2025-26కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకున్న సంగారెడ్డి, సదాశివపేట, కంది, కొండాపూర్,మండలాల క్రీడాకారులు నేడు ఉదయం 9 గంటలకు గిర్మాపూర్ పాఠశాల ప్రాంగణంలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో అశోక్, ఎంపీడీవో సౌమ్యశ్రీ,, ఎంఈఓ దశరథ్, గిర్మాపూర్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్, అసెంబ్లీకి సంబంధించిన వ్యాయామ ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాఠశాల స్టేజి నిర్మాణానికి భూమి పూజ



**మల్దకల్ ఫిబ్రవరి 5(జనంసాక్షి)**మండల పరిధిలోని బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాజీ ఎంపీపీ వై. సత్యారెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థుల కోసం స్టేజి నిర్మాణానికి మాజీ ఎంపీపీ వై సత్యారెడ్డి,గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి, కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వై సత్యారెడ్డి మాట్లాడుతూపాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం స్టేజి నిర్మాణం ఐదు లక్షలతో ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు.ఈ కొత్త వేదిక పాఠశాల సంస్కృతిక కార్యక్రమాలు వార్షికోత్సవాలు,సభలకు విద్యార్థులకు ఎంతో గాను ఉపయోగపడుతుందని తెలిపారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశయాలు పెట్టుకునీ తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలకు పంపుతుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌని మహేష్,గ్రామ పెద్దలు మీసాల రాజారెడ్డి, జిన్ను కృష్ణారెడ్డి, రూముల తిమ్మారెడ్డి,రాగి మాన్ తిమ్మారెడ్డి, గోకారన్న,తెలుగు కృష్ణమూర్తి,సుభాన్,మాజీ ఎంపిటిసి కాకి సవరన్న, వడ్డే గోపాల్,రాజు కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ లెస్సన్ ప్రాక్టికల్స్‌ను సందర్శించిన విద్యాశాఖ అధికారి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి):**

ప్రగతి బిఈడి కాలేజ్ బీఈడీ సెకండ్ ఇయర్ విద్యార్థులు గవర్నమెంట్ హై స్కూల్ నాగర్ కర్నూల్ లో ఫైనల్ టీచింగ్ ప్రాక్టీస్ ప్రాక్టికల్స్ కి హాజరు కావడం జరిగింది. ఫైనల్ టీచింగ్ ప్రాక్టీస్ కి లెసన్స్ ప్లాన్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎలా తయారు చేశారో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నూతన బోధన పద్ధతులని అనపర్చుకోవాలని, బోధన అర్థవంతంగా జరగాలంటే బోధన అభ్యాసన పరికరాలను ఉపయోగించు కోవాలని విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సూచించారు. గవర్నమెంట్ జాబ్ సాధించిన తర్వాత కూడా ఇదే క్రమంలో లెసన్ ప్లాన్లు టీఎంలు టిఎల్ఎం లు బోధనలో ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి మొహమ్మద్ షర్ఫుద్దీన్, లెక్చరర్ లు బీఈడీ శిక్షకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

**తూప్రాన్ ఫిబ్రవరి 5 (జనం సాక్షి):**

అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమ్రిన్ షారుకును భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి తెలిపారు. తూప్రాన్‌లో ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా నెరవేర్చిందని అన్నారు. తూప్రాన్ మున్సిపల్ ఒకటో వార్డు అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి అమ్రిన్ షారుక్ తరఫున ఆ వార్డ్ కాంగ్రెస్ ఇన్చార్జి అయిన కమ్మరి శ్రీనివాసాచారి ప్రచారం ప్రారంభించారు. తూప్రాన్ లో నియంతృత్వం చాలా పెరిగిపోయిందని, ప్రజాస్వామిక వాతావరణం కోసమే తాను కాంగ్రెస్ తరఫున మొదటి వార్డుతో పాటుగా అన్ని వార్డులలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రచారం చేస్తానని తెలిపారు. వందలాదిమంది మైనారిటీ యువత, మహిళలు వెంటరాగా శ్రీనివాసాచారి తనదైన



ఆకర్షణీయమైన ఉపన్యాసాలు చేస్తూ ప్రజల్లో ఉత్సాహం రేకెత్తించారు. అనేకమంది ముస్లిం పెద్దలు శ్రీమతి అమ్రిన్ షారుక్ కు మద్దతు తెలిపారు. తూప్రాన్ మొదటి వార్డులో నిశ్శబ్ద విప్లవం మొదలయిందని, అవినీతిపరుల, దోపిడీదారుల, భూ ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని బిఆర్ఎస్ అభ్యర్థి మూడుసార్లు ప్రచారాన్ని అడ్డుకున్నాడని తెలిపారు.కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తున్న అమాయక ఆడపిల్లల గొంతులు పట్టుకోవడం అంటే తూప్రాన్ ను చెరపట్టడమే అని శ్రీనివాస చారి తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఉపన్యసించారు. తూప్రాన్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండాతో అధికారంలోకి రాగానే గజ్వేల్ స్థాయి అభివృద్ధిని తూప్రాన్ లో తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## మోడీ అభివృద్ధిని చూసి గెలిపించండి

### 13 వార్డు బిజెపి అభ్యర్థి సాయికిరణ్

**తూప్రాన్ ఫిబ్రవరి 5 ( జనం సాక్షి):**

వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికి మార్పుకోసం ఒక అవకాశం ఇవ్వాలని తూప్రాన్ మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దేవత సాయి కిరణ్ అన్నారు. గురువారం పట్టణంలో బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆస్తుల కోసం రాజకీయాలకు వచ్చిన వారికీ, అభివృద్ధి కోసం వచ్చిన వారికీ మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. మోడీ నాయకత్వం లో కేంద్రం లో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి ని చూసి తనకు ఓటు వేయాలని అన్నారు. 13వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ ల సమయంలో హంగామా చేసే పార్టీలను నమ్మి మోసపోవద్దని అన్నారు. బీజేపీ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ



వ్యక్తి అభివృద్ధి పార్టీ కాదు అని ప్రజల అభివృద్ధి పార్టీ అని అన్నారు. అవినీతి లేని అభివృద్ధి కోసం బీజేపీ కి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారం లో మహిళలు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## బేడా బుడగ జంగం మండల కమిటీ ఎన్నిక



**మిడ్జిల్. ఫిబ్రవరి 5:( జనం సాక్షి)**

బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు. మిడ్జిల్ మండల బేడా బుడగ జంగం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు శ్రీ దుద్దుకూరి రాములు, ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా కళ్లెం స్వామి , కార్యదర్శిగా విభూది శివ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమానికి బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ , రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు సిరిగిరి శ్రీను ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.

సమాజం బుడగజంగాలు అభివృద్ధి చెందాలంటే ఐక్యత అత్యంత అవసరం అని, బేడా బుడగ జంగం ప్రజలందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కమిటీ ఉపాధ్యక్షులుగా కళ్లెం రామాంజనేయులు , కప్పెర బుచ్చయ్య, కోశాధికారిగా వానరాశి రాములు, సహాయ కార్యదర్శిగా దూద్దుకూరి శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా కప్పెర బాబులు, ప్రచార కార్యదర్శిగా కప్పెర జంగయ్య. ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు రాష్ట్ర నాయకులు. రాష్ట్ర యువత అధ్యక్షులు చెన్నయ్య. సహాయ కార్యదర్శి బన్నీ. రాజశేఖర్. శివ. రవి పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన

కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలోని 24,25,26,05,38వ వార్డులలో ఇంటిటి ప్రచారం నిర్వహించారు. సంగారెడ్డి మున్సిపాలిటీలోని 38 వార్డులలో అన్ని చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, జగ్గారెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పట్టణానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి సంగారెడ్డి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు.

సదాశివపేటలో జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన సదాశివపేట లో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. సదాశివపేట శంభు లింగేశ్వర ఆలయం మొదలుకుని దుర్గమ్మ గుడి, గాంధీ చౌక్, శాస్త్రి రోడ్, బస్టాండ్, సుభాష్ రోడ్, తిలక్ రోడ్ గుండా పాదయాత్రగా తిరుగుతూ సందడి చేశారు. వ్యాపారులను,ప్రజలను పలకరిస్తూ ముందుకు సాగారు. గాంధీ చౌక్‌లో ఒక దుకాణంలో కూర్చుని కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలతో సమావేశం అయ్యారు. చాయ్ తాగుతూ కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులకు పలు సూచనలు చేశారు. సదాశివపేట పట్టణం లోని 26 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. అలా గెలిపించుకుంటే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి నిధులు తీసుకువచ్చి సదాశివపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల్లో గెలుపే ముఖ్యమని, గెలిచి తనవద్దకు రావాలన్నారు. ఈ పర్యటన లో జగ్గారెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, చిరు, కంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5(జనం సాక్షి):**నారాయణపేట జిల్లాలో 4 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నేప థ్యంలో ఎన్నికల ప్రక్రియను పూర్తిగా శాంతియుతంగా, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అమలులో ఉన్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహా యింపులు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం, లౌడ్‌స్పీకర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించడం నేరమని తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు, కుల, మత, వర్గ విభేదాలు సృష్టించే వ్యాఖ్య లు, తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేసి, అరెస్టులు కూడా చేయబడతాయని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడి యా వేదికగా జరుగుతున్న ఎన్నికల నిబంధనల ఉల్లంఘ నలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా పోలీస్ బందోబస్తును భారీగా పెంచామని, సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బల గాలను మోహరించామని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను సహించబోమని, పరిస్థితిని పూర్తిగా నియంత్రణలో ఉంచుతామని హెచ్చరించారు. ఎన్నికల సమ యంలో చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై రాజకీయ పార్టీలు లేదా వారి అనుచరులపై ఎటువంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా ఎస్పీ అన్నా రు. ప్రజలు ఎలాంటి అను మానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజలను ఎస్పీ కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**- బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు - కానుగుల జోగయ్య కన్యాకుమారి**





**వెల్దండ ఫిబ్రవరి 05 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రానికి చెందిన పుట్ట యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల కన్యాకుమారి జోగయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృత దేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలను అందజేయడం జరిగింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించడం జరిగింది. అదేవిధంగా ఎప్పుడు మీకు నేను అందుబాటులో ఉండి మీకు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సిర్సనగండ్ల శేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి,మట్ట శ్రీను,మావిళ్ళ గణేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు, అవగాహన



**మిడ్జిల్, ఫిబ్రవరి 5 (జనం సాక్షి)**
మండలంలోని ఈదులబాయ్ తాండ గ్రామపంచాయతీలో ఉచిత పశువైద్య శిబిరంలో భాగంగా గురువారం వెటర్నరీ డాక్టర్ శివరాజ్ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశు వైద్య-పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించి 94 పాడి పశువులకు చికిత్సలు అందించడం జరిగింది. 45 దూడలకు నటల నివారణ మందులు పంపిణీ చేశారు. రాయితీపైన గడ్డి విత్తనాల పంపిణీ, పశువులలో గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాల గురించి, వైద్య సేవలు అందించుటకుకు. చర్యలు. రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు.

## 11న ఉచిత కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి):** జిల్లా ఆందత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డులో గల శోభ ఆప్టికల్‌లో ఈనెల 11న బుధవారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి. శివారెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్ట్ పోరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటిఆసుపత్రి, ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు, ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

# మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ



**మల్దకల్ ఫిబ్రవరి 5(జనంసాక్షి)** మండల పరిధిలోని ఎల్కూరు ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలనుగురువారం ఎంఈఓ సురేష్ సందర్శించారు.ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనను విద్యార్థుల విద్యాభివృద్ధిని అన్ని రికార్డులుపరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ప్రతిరోజు డైరీ రాయడం జరగాలని వెనుకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని మధ్యాహ్న భోజనమును మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని చెప్పడం జరిగింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్కూర్ లో మధ్యాహ్న భోజనమును పరిశీలించి మెనూ ప్రకారం చేయాలని సూచించారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. ఎల్కూర్,మల్దకల్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు మొన్న జరిగిన పార్ట్ 2 పరీక్షలపై సమీక్ష చేసి 10వ తరగతి పరీక్షలు కేవలం 37 రోజుల సమయం మాత్రమే ఉన్నందున ఒక్క నిముషం కూడా వృథా చేయకుండా అన్ని సబ్జెక్టులకు ప్రణాళిక తయారుచేసుకొని చదివి అందరూ విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని ఆదేశించారు.



## విద్యుత్ సమస్యలపై ప్రజాబాట

**న్యాల్ కల్, ఫిబ్రవరి 5, (జనం సాక్షి) :** జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు గురువారం మండలంలోని న్యామతాబాద్ గ్రామంలో "ప్రజాబాట" కార్యక్రమాన్ని చేపట్టారు. "విద్యుత్ సమస్యలపై ప్రజా బాట" కార్యక్రమంలో భాగంగా.. జహీరాబాద్ డిఈ లక్ష్మీనారాయణ, ఏడీ రజినీకాంత్, మండల విద్యుత్ అధికారి అర్జున్ రావ్ ల పర్యవేక్షణలో గ్రామంలో నెలకొన్న పలు విద్యుత్ సమస్యలను నేరుగా సమీక్షించారు. లో ఓల్టేజ్, విద్యుత్ సరఫరాకు అంతరాయం, ప్రత్యేకంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, పలువురు గ్రామస్తులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

**- పాఠశాల కరస్పాండెంట్ సామల బాలరాజు**



ఊర్కొండ ఫిబ్రవరి 05, ( జనం సాక్షి)
విద్యతోపాటు సేవా గుణాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని కరస్పాండెంట్ సామల బాలరాజు అన్నారు.ఉరుకొండ మండలములోని స్థానిక శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు మదర్ ల్యాండ్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ వారికి అనాథ పిల్లల చదువుల కోసం విరాళాలు సేకరించి కొంత మొత్తాన్ని అందజేశారు.విద్యార్థులకు చదువుతో పాటు సమాజం పట్ల సానుకూల దృక్పథం ,సేవాగుణం అలవరచడం విద్యలో భాగమని పాఠశాల కరస్పాండెంట్ బాల్ రాజు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ ,వైస్ ప్రిన్సిపాల్ రామ్ పెరుమాండ్ల మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నంగునూర్ ఫిబ్రవరి 5 (జనం సాక్షి)
నంగునూరు మండలం కోనాయిపల్లి లో గురువారం రోజు బత్తిని సాయవ్వ ఆరోగ్యంతో మరణించడం జరిగింది . గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కి తెలియాజేయగా వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య గ్రామ సర్పంచ్ మానస ప్రభాకర్ రెడ్డి రైతు సమన్వయ అధ్యక్షుడు నిమ్మ బాపు రెడ్డి బి ఆర్ ఎస్ గ్రామ బూత్ కన్వీనర్ పెద్ది శ్రీకాంత్ రెడ్డి .బి ఆర్ ఎస్ నాయకులు మల్లమరి మహేందర్, మల్లమరి రఘు కొయ్యడ వెంకటేశం పాల్గొన్నారు.





# మార్చ్ చివరి వరకు పన్నులు వసూళ్లు చేయాల్సిందే

**- జహీరాబాద్ డివిజన్ డీఎల్పీఓ అమృత**

**న్యాల్ కల్, ఫిబ్రవరి 05, (జనం సాక్షి) :** 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలోని ఇంటి, వ్యాపార, తదితర పన్నులు, లైసెన్సులను ఈ ఏడాది మార్చ్ నెల చివరి నాటికి తప్పనిసరిగా వసూళ్ళు చేయాలని జహీరాబాద్ డివిజన్ డిఎల్పిఓ అమృత ఆదేశించారు. గురువారం న్యాల్ కల్ లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మండల రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖాధికారులతో పన్నుల వసూళ్లు, వ్యాపారుల లైసెన్సులు, ఓటరు జాబితా తదితర అంశాలపై అధికార బృందంతో సమీక్ష నిర్వహించారు. మ్యానువల్, ఆన్ లైన్ ద్వారా వసూళ్ళు చేసిన పన్నులు, లైసెన్సుల ద్వారా వచ్చిన నగదును అంతర్జాలంలో మాత్రమే నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభులు, ఎంపీఓ సౌజన్య, ఎంపీపీ పర్యవేక్షకుడు నరేష్, జిపీవో లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల్లోని నైపుణ్యాలను వెలికి తీయడమే సీఎం కప్ లక్ష్యం



**వెల్దండ ఫిబ్రవరి 05 ( జనంసాక్షి ):** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు దాగి ఉన్న ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీయడమే సీఎం కప్ పోటీల ప్రధాన లక్ష్మణ్ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. వెళ్తున్న మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో మండల స్థాయి సీఎం క్రీడా పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోటీల్లో గెలుపు ఓటమి లను సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## గిరిజన భవనానికి అధ్యక్షుడు అజిత్ నాయక్ రంగులు

**వెల్దండ ఫిబ్రవరి 05 ( జనంసాక్షి ):**



మండల గిరిజన సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన అజిత్ నాయక్ గిరిజన సమాజ అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. అధ్యక్షుడు ఎన్నికలు ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా గురువారం గిరిజన భవనానికి కొత్తగా పెయింటింగ్ వేయించడం జరిగింది. ఇచ్చిన హామీలను మాటలకే పరిమితం కాకుండా దశలవారీగా అమలులో చేసి చూపిస్తానని, గిరిజన సమాజాభివృద్ధే ప్రధాన లక్ష్యమని, నిరంతరం గిరిజన జాతి అభివృద్ధి కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. హామీలు నిలబెట్టుకున్న అజిత్ నాయకులు పలువురు గిరిజన సంఘం నాయకులు,పెద్దలు అభినందించి సత్కరించారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం ఇవ్వాలి

**- మండల విద్యాధికారి నరసింహ**

**- వివిధ పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ బృందం**



**వీపనగండ్ల, ఫిబ్రవరి 6 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలోని పి.ఎస్.గోవర్ధనగిరి ప్రాథమిక పాఠశాల, పి.ఎస్.ఎం.ఆర్సి వీపనగండ్ల ప్రాథమిక పాఠశాలను పి.ఎస్.బీ.సీ.కాలనీ ప్రాథమిక పాఠశాలను జిల్లా ప్రత్యేక బృందం పరిశీలకులు పాఠశాలను సందర్శించడం జరిగింది.పాఠశాలల్లో విద్యార్థుల యొక్క ప్రగతి పత్రాలు పరిశీలించారు. పాఠశాలలో అన్ని రికార్డులను పరిశీలించారు. తెలుగు, ఆంగ్లము,గణితం లో విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది.ఈ యొక్క పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు అమలయ్యే విధంగా చూడాలని అన్నారు. ఎఫ్.ఎల్.ఎస్.కు సంబంధించిన సాధన-1,సాధన- 2 పరీక్ష ఫలితాలను పరిశీలించారు. ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది అని జిల్లా బృందం అన్నారు.ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి నరసింహులు, వివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు కురుమూర్తి, సాయి లత, కల్పన, ఉపాధ్యాయులు రంజిత్, భారతి, దేవేందర్, రవికుమార్, ప్రత్యేక బృందా పరిశీలకులు జితేందర్,నరేందర్ రెడ్డి , ప్రేమలత,మీనా,గసేర్, సిఆర్పి వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రచారంతో ఆకట్టుకుంటున్న పులిమామిడి మమత



**సదాశివాపేట, జనవరి 5( జనం సాక్షి)**
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమత రాజు వినూత్న ప్రచారంతో ఆకట్టుకుంటుంది. ఉదయం నుంచి వార్డు ప్రజలందరితో కలిసి ఇంటింటా తిరుగుతూ గతంలో 12వ వార్డులో తాము చేసిన అభివృద్ధి గురించి వార్డు ప్రజలకు వివరిస్తూ తనను భారీ మెజార్టీతో గెలిపించి వాడు అభివృద్ధికి సహకరించాలని కోరారు. గత 20 సంవత్సరాల నుండి పదవిలో ఉన్నా కూడా వార్డు ప్రజలను పట్టించు కోలేని నాయకులు మళ్లీ వాడు ప్రజలకు ఆశ చూపి మభ్య పెట్టాలని చూస్తున్నారని అలాంటి వారి మాటలు వార్డు ప్రజలు నమ్మకూడదని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున వాడు అభివృద్ధికి టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ రెడ్డి సహాయ సహకారాలతో వార్డులో అవసరమయ్యే మౌలిక సదుపాయాలు సమకూరుస్తామని ఈ సందర్భంగా అభ్యర్థి మమత రాజు తెలిపారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, కంది కృష్ణ, 12వ వార్డు ఇంచార్జ్ వడ్ల బింబధర్ చారీ, మైనారిటీ సోదరులు ఎగ్బాల్, చోటు, సత్తార్, ఫయాజ్, జబ్బార్, ఇసుబ్, ఖర్చర్ల హరీష్, నరేష్, రాగం అనిల్, చిన్న, గుణాకర్, ఆంజనేయులు, రాము, ఇహకీల్ ఫహీం, మాణిక్యం, పరమదాసు, అఖిల్, మనోజ్, సోమ శంకర్ పాల్గొన్నారు.

# "కాంగ్రెస్ గెలుపుతోనే పట్టణ అభివృద్ధి సాధ్యం"



**- కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి షరీఫా బేగం మొహమ్మద్ ఖాజా**

**చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 05 :** గత బీఆర్ఎస్ పరిపాలనలో చేర్యాల పట్టణాన్ని అస్తవ్యస్తం చేసి బీఆర్ఎస్ నాయకులు నాశనం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే చేర్యాల పట్టణం అభివృద్ధి చెందుతుందని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి షరీఫా బేగం ఖాజా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కాంగ్రెస్ శ్రేణులు కాలనీ ప్రజలతో కలిసి గడపగడపకు తిరుగుతూ తమను గెలిపించాలని ఓటర్లను కోరారు. చేర్యాల అంగడి బజార్ లో ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని బీఆర్ఎస్ నాయకులు కూల్చివేసి పట్టణ ప్రజలకు అందుబాటులో లేకుండా తీరని అన్యాయం చేశారన్నారు. ఇక్కడి బీఆర్ఎస్ నాయకులు ఎన్నో ఏండ్లుగా ఉన్న పశువుల అంగడిని అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కి వత్తాసు పలికి కట్టబెట్టి కబ్జా చేశారని అన్నారు. చికెన్ మటన్, కూరగాయలు చిరు వ్యాపారుల షేటర్లను తొలగించి వారి ఉపాధిని పూర్తిగా దెబ్బతీసి అన్యాయం చేసి అస్తవ్యస్తంగా మార్చిన బీఆర్ఎస్ పాలకుల విధానాలు పట్టణ ప్రజలకు తెలుసన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు నిరసనగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ద్వారానే చేర్యాల పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. నీతి నిజాయితీగా ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని తమను ఆశీర్వదించి ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనిగారి బిక్షపతి, శనిగారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలల్లో ' సృజన టెక్ ఫెస్ట్'






- విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 5 జనంసాక్షి**
రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రతి సంవత్సరం నిర్వహించే ' సృజన టెక్ ఫెస్ట్--2026' కార్యక్రమం ఫిబ్రవరి 5వ తేదీన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయిలో ఘనంగా జరిగింది. ఈ టెక్ ఫెస్ట్‌ను జిల్లాలోని కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎస్. రాజీ, ప్రొఫెసర్ బి. తేజవర్ధన్, టెక్ ఫెస్ట్ కోఆర్డినేటర్ బి. శ్యామ్‌రాజ్ (మెకానికల్ హెచ్‌ఓడి), అలాగే కేడీఆర్ జీపిటి ప్రిన్సిపాల్ బి. జగన్ ఆధ్వర్యంలో నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలైన మహబూబ్‌నగర్, కొడాద, వడెపల్లి, కేడీఆర్ తదితర కళాశాలల విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ప్రాజెక్టులను జ్యూరీ సభ్యులు సునిశితంగా పరిశీలించారు. ప్రాజెక్టుల రూపకల్పన, వినియోగ సామర్థ్యం, సమాజానికి ఉపయోగకరత అంశాలను ఆధారంగా తీసుకుని జ్యూరీ సభ్యులు గ్రేడింగ్ చేసి బహుమతులు ప్రకటించారు. రైతులకు అత్యంత ఉపయోగకరంగా రూపొందించిన ధాన్యాలు ఎండబెట్టే యంత్రం ప్రాజెక్టుకు గాను కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా కేడీఆర్ జీపిటి డీఎంఈ 2023--26 బ్యాచ్ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, మెకానికల్ హెచ్‌ఓడి శ్యామ్‌రాజ్ , మెకానికల్ శాఖ అధ్యాపకులు, సీనియర్ లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ మరిన్ని వినూత్న, ప్రజాప్రయోజన ప్రాజెక్టులు రూపొందించి రాష్ట్ర స్థాయిలో కళాశాల పేరు ప్రతిష్టలను పెంచాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రాజెక్టు లోకల్ మరియు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు, రాష్ట్ర స్థాయి 'తెలంగాణ స్టేట్ లెవెల్ టెక్ ఫెస్ట్'కు ఎంపికై పాల్గొనే అనుమతి పొందింది.

# ప్రకృతి మేలు కోసం బట్ట సంచులనే వాడాలి

- ప్రొఫెసర్ జి. సుకన్య

**జడ్చర్ల, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా జడ్చర్ల లోని డాక్టర్ బి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈకో క్లబ్ మరియు వాణిజ్య శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం బట్ట సంచుల తయారీపై ఒక రోజు వర్క్ షాపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. సుకన్య అధ్యక్షత వహించి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పర్యావరణం ప్లాస్టిక్ మయమైందని, ముఖ్యంగా ప్లాస్టిక్ సంచుల వాడకం వల్ల ప్రాణికోటికి, మానవాళికి తీవ్ర నష్టం జరుగుతోందని, ప్లాస్టిక్ భూమిలో కలవడానికి కొన్ని వందల ఏళ్ల పడుతుందని, ఇది భూసారాన్ని తగ్గించి పంటలపై ప్రభావం చూపుతుందని వివరించారు. భావి భారత పౌరులైన విద్యార్థులు పర్యావరణంపై అవగాహన పెంచుకుని, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా బట్ట సంచుల వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులకు బట్ట సంచుల తయారీ విధానాన్ని క్షుణ్ణంగా వివరించగా, విద్యార్థులు స్వయంగా కాటన్ క్లాత్ సంచులను తయారు చేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వేముల శ్రీనివాస్, ఈకో క్లబ్ కన్వీనర్ ఇషత్ సుల్తానా, సభ్యులు డాక్టర్ నరసింహారావు, డాక్టర్ మాధురి, ఆచార్యులు విద్యార్థులూల్గొన్నారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

- బారాస ఎన్నికల ఇంచార్జి - జూపల్లి భాస్కర్ రావు

**వెల్దండ ఫిబ్రవరి 05 ( జనంసాక్షి ) :**



కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందడం తథ్యమని భారాస ఎన్నికల ఇన్చార్జి వెల్దండ ఉమ్మడి మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం వెల్దండలోని ఆపార్టీ కార్యాలయంలో విలేఖరులతో ఆయన మాట్లాడారు. కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు చాల చైతన్య వంతులను అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో పాటు భారాస హయంలో పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నామని, ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు కల్వకుర్తి మున్సిపాలిటీపై మరోసారి భారాస జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి తగుళ్ల కొండల్ యాదవ్, బచ్చలకూర శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ సాయికుమార్,మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచులు జంగిలి నిరంజన్, పురుగుల నరసింహ ముదిరాజ్, జగపతి, మాదిగ ఐక్యవేదిక మండల కార్యదర్శి శ్రీనివాసులు,సీరాజ్, అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## వదినపై మరిది దాడి కేసు నమోదు

**మల్దకల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి)** జోగులాంబగద్వాల్ జిల్లా మల్దకల్ మండలం పెద్దొడ్డి గ్రామానికి చెందిన రాముడు వదినపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం రాత్రిపొలం తగాదా విషయంలో ఇరువర్గాలు ఘర్షణపడారు. శంకరమ్మ కు పొలంఎక్కువ ఉందని మరిది రాముడు శంకరమ్మ పై కర్రతోదాడి చేయగా తలకు బలమైన గాయాలు అయ్యాయి.శంకరమ్మ ఫిర్యాదు మేరకు రాముడుపై కేసు నమోదు చేసి చేస్తున్నట్లు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండ శ్రీహరి తెలిపారు. చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పేట మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం



**నారాయణపేట ఫిబ్రవరి5 (జనం సాక్షి):** నారాయణపేట మున్సిపాలిటీలో వివిధ వార్డులలో మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 8వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి అమ్మపల్లి శిరీష చెన్నారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించి ఆడపడుచులకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు

## అనుమానాస్పదంగా వృద్ధుడు మృతి



**మల్దకల్ ఫిబ్రవరి 5(జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ పెద్ద తండాలో వ్యక్తి అనుమానాస్పదంగామృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దతాండకు చెందిన బందే నాయక్ (70) వృద్ధుడు అనుమానాస్పదంగా ఇంట్లోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.గట్టు మండలం బింగిదొడ్డి తాండకు చెందిన కూతురు పార్వతి తండాలోని తండ్రి వద్ద ఉండి జీవనం పోషిస్తుంది. బుధవారం ఉదయం 9 గంటలకు కూతురు పార్వతి కూలి పని వెళ్ళింది. సాయంత్రం వచ్చి తర్వాత తండ్రి తీవ్ర అనారోగ్యానికి గురికాగా వెంటనే గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుండి కర్నూల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ఇంట్లో గడ్డి మందు ఉండడంతో అనుమానం వ్యక్తం చేయగా వృద్ధుడు ఎలాంటి మందు సేవించలేదని గుర్తించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ గోపాల్ నాయక్ తెలిపారు.

## శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

ఊర్కొండ ఫిబ్రవరి 05, (జనం సాక్షి )
మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ చెరుకు తిరుప తమ్మ శివయ్య ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు శుభసూచకమని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు తిరుపతమ్మ శివయ్య , బీసీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మనికంఠ బిజెపి గ్రామ అధ్యక్షులు వాటం ఆంజనేయులు, గ్రామ పెద్దలు, మహిళలు , యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

